తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, జూన్ 29, 2025 | సంపుటి-1 సంచిక-199 పేజీలు-09
The Largest Readers Local Digital Daily

## నీటి సమస్య ఉండొద్దు



తాగునీటి పథకాలు వేగంగా పూర్తి చేయాలి

- అధికారులు చర్యలు తీసుకోవాలి
- గురుకుల పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు తాగునీటి సరఫరా చేయాలి
- జీపీలకు అవార్డులు వచ్చేలా కృషి చేయాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఉపాధి హామీ కార్డు ఉన్నప్రతి వ్యక్తికి వంద రోజులు పని కల్పించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

2

# ప్రశ్నార్థకంగా డంపింగ్ యార్డు!?





### పెదవి విప్పని గుమ్మడిదల జేఏసీ

3

- నాయకులను నమ్ముకుంటే తప్పుకుంటారా ?
- సేకరించిన డబ్బుల లెక్కలు చెప్పండి
- ఆందోళన ఎందుకు విరమించినట్లు..
- మా కష్టాలు మేమే పడతాం...
- ఎన్నికల సమయంలో మా తడాఖా చూపిస్తాం..
- జేఏసీ నేతల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం



డంపింగ్ యార్డ్ రెండు గ్రామాల ప్రధాన సమస్య. గత 144 రోజులుగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నా సమస్య మాత్రం కొలిక్కి రావడం లేదు. ప్రతిరోజు నల్లవల్లి గ్రామ ప్రజలు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నా వారి శ్రమ వృధాగానే పోతుంది. ఈ విషయంలో వారికి మద్దతుగా నిలిచిన వివిధ గ్రామాల ప్రజలు తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. వారి ముందు నటన ప్రదర్శిస్తూ సహకరిస్తున్నామని కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఇలాంటి నాయకులను గ్రామ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. రోజుల తరబడి ఆందోళన చేస్తున్నా సమస్యను పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు గానీ పార్టీల నాయకులు గానీ అధికారులు గానీ తమకు పట్టింపు లేకుండా ఎందుకు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు నుండి ఉత్పన్నమవుతున్న ప్రశ్న.

(గుమ్మడిదల-సిరిన్యూస్)

## మొక్కలు నాటి సంరక్షించాలి



- ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలి
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి
- నాటి మొక్కలను అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాలి
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

7

## మెదక్‌లో దారుణం



- కోర్టు భవనం పై నుండి దూకిన దంపతులు
- భార్య అక్కడికక్కడే మృతి
- పిల్లలకు, భర్తకు తీవ్ర గాయాలు
- కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

2

## ఇంద్రేశంలో అక్రమ భవనం కూల్చివేత



- సిరి కథనానికి స్పందించిన అధికారులు
- అనుమతులు లేని జీ ప్లస్ ఫోర్ స్లాబ్ తొలగింపు

సిరి ఎఫెక్ట్



అక్రమ నిర్మాణాల అడ్డా ఇంద్రేశం!

పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామంలో అనుమతి లేకుండా భారీ భవనంపై అదనపు అంతస్తులు నిర్మించడంతో పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకున్నారు. సిరి దినపత్రికలో ఇటీవల అక్రమ నిర్మాణాలపై కథనం ప్రచురించడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సిబ్బందితో పై అంతస్తు స్లాబ్ కూల్చివేశారు. ఇంద్రేశం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి సుభాష్, సిబ్బంది శనివారం నాడు అనుమతులు లేకుండానే జీ ప్లస్ ఫోర్ వేసిన స్లాబ్ ను మెషిన్లు వాడి తొలగించారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ అనుమతులకు మించి స్లాబ్లు వేసి అదనపు అంతస్తులను నిర్మిస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇంద్రేశం గ్రామ పరిధిలో అక్రమ నిర్మాణాలను, అదనంగా నిర్మిస్తున్న అంతస్తులపై కఠినంగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు.

- పటాన్చెరు, జూన్ 28(సిరి న్యూస్)

# నీటి సమస్య ఉండొద్దు

## అధికారులు చర్యలు తీసుకోవాలి



- తాగునీటి పథకాలు వేగంగా పూర్తి చేయాలి
- గురుకుల పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు తాగునీటి సరఫరా చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 28 (సిరి న్యూస్) :** జిల్లాలో తాగునీటి సమస్యలు లేకుండా, అన్ని ఆవాస ప్రాంతాలకు తాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని మంజీరా బ్యారేజీ, సింగూర్ ప్రాజెక్టు నుండి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ కు సరఫరా అవుతున్న తాగునీటి వివరాలను, మంజీరా బ్యారేజ్ పరిస్థితి, నారింజ వాగు, సింగూర్ పరివాహక ప్రాంతం, వివరాలు, నూతనంగా చేపట్టిన చెరువుల కుంటల నిర్మాణం పనుల పురోగతి, తాగునీటి సరఫరాల పై నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం బ్యారేజీల నీటిమట్టాలు ఎంత ఉన్నాయి, నీటి సరఫరా కొనసాగే పరిస్థితి, మిషన్ భగీరథ ,నీరు సరఫరా అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ, నీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని జరాసంఘం, న్యాల్కల్ మండలాలలో అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని గురుకుల సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలు అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు సరఫరాయి మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టి లో పెట్టుకొని లీకేజీలకు అవసరమైన మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రజలకు అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ కుళాయిల ద్వారా నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో, గ్రామాలలో వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టారు. మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధులు వల్ల కలిగే సమస్యలను ప్రజలకు వివరించి అవసరమైన జాగ్రత్త చర్యలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,మిషన్ భగీరథ డి ఈ రఘువీర్, ఏ ఏ పాషా, ఈ ఈ పబ్లిక్ హెల్త్ కృష్ణ మోహన్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జీపీలకు అవార్డులు వచ్చేలా కృషి చేయాలి

- జిల్లాకు జాతీయ స్థాయి అవార్డులే లక్ష్యంగా ముందుకు సాగాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఉపాధి హామీ కార్డు ఉన్నప్రతి వ్యక్తికి వంద రోజులు పనీ కల్పించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 28 (సిరి న్యూస్) :** జిల్లాలోని ఎక్కువ గ్రామ పంచాయతీలకు జాతీయ స్థాయి పంచాయతీ అవార్డులు వచ్చేలా అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యం అన్నారు. జిల్లాలోని పంచాయతీ రాజ్ విభాగం పరిధిలోని వివిధ శాఖల అధికారులకు , ఎంపీడీవో లు ఎంపీలు తో జిల్లా కలెక్టర్ సమక్షంలో సమావేశం ఎన్ ఆర్ జి ఎస్, ఎస్ బి ఎం, స్వచ్ఛ సర్వేక్షణ గ్రామ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించడం జరిగింది నిర్వహించారు. జాతీయ పంచాయతీ అవార్డ్స్ కి సంబంధించి, పంచాయతీ అడ్వర్టైజ్మెంట్ ఇండెక్స్ పై జిల్లా అధికారులు ఎంపీడీవోలు శిక్షణ నిర్వహించడం జరిగింది, గ్రామపంచాయతీలో జాతీయ స్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డు ఎంపిక అయ్యేలా గ్రామపంచాయతీలో చేపట్టాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ లు ముఖ్య అతిథి లు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలలో ఎక్కువ సంఖ్యలో గ్రామపంచాయతీలు జాతీయస్థాయి పంచాయతీ అవార్డుకు ఎంపికయ్యేల వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతీయస్థాయి అవార్డు కోసం తొమ్మిది విభాగాలకు చెందిన 147 ప్రశ్నలతో గ్రామపంచాయతీ అడ్వర్టైజ్మెంట్ ఇండెక్స్ ను జూలై 15వ తేదీలోగా జిల్లా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అధికారులకు సూచించారు. అవార్డు ఎంపికకు పేదరికం లేని మెరుగైన జీవనోపాధి పంచాయతీ, ఆరోగ్యకరమైన పంచాయితీ ,క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ, గ్రామ పంచాయతీలో స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు, గ్రామపంచాయతీలలో సామాజిక న్యాయం సామాజిక భద్రత అమలు, గ్రామ పంచాయతీలలో సుపరిపాలన, గ్రామపంచాయతీలలో మహిళల స్వయం సమృద్ధి తదితర అంశాలకు చెందిన 147 ప్రశ్నలకు సంబంధించిన గ్రామ పంచాయతీ అడ్వర్టైజ్మెంట్ ఇండెక్స్ లో సమగ్ర వివరాలను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూరించాలన్నారు. ఎంపీడీవోలు , ఎంపీ వోలు ఆయా మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి మహిళా సమాఖ్య సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలోని ఎక్కువ మొత్తంలో పంచాయతీలకు జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈవో. జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, పి డి డిఆర్డిఓ జ్యోతి. జిల్లా వైద్యశాఖ అధికారి ని గాయత్రి,అడిషనల్ డిఆర్డివోలు, ఈ ఈ పి ఆర్, జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీ వోలు, ఏపీవోలు, ఏపిఎంలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



- కోర్టు భవనం పై నుండి దూకిన దంపతులు
- భార్య అక్కడికక్కడే మృతి
- పిల్లలకు, భర్తకుకు తీవ్ర గాయాలు
- కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

# మెదక్‌లో దారుణం

**మెదక్ ప్రతినిధి, జూన్ 28 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా కోర్టు భవనం పై నుండి ఇద్దరు పిల్లలతో సహా దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఘటన స్థలాన్ని కోర్టు ఉన్నతాధికారులతో పాటు డిఎస్పి, సిఐలు సందర్శించారు. ప్రాథమిక వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా పరిధిలో గల దౌల్తాబాద్ మండలానికి చెందిన రమ్య, నవీన్ దంపతులకు ఇద్దరు పిల్లలు. గతంలో కుటుంబ కలహాలతో దంపతుల మధ్య గొడవ జరిగి రమ్య తల్లి గారి ఇంటిని తగలబెట్టిన సంఘటనలో నవీన్ నిందితుడు. ఈ కేసులో నవీన్ బైకును మొబైలు పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు పెట్టారు ఈ విషయంలో మెదక్ జిల్లా కోర్టుకు శనివారం నాడు చేరుకున్న నవీన్, రమ్య దంపతులు కోర్టు ప్రాంగణంలో గొడవపడి తన బైకు, సెల్ ఫోన్ ఇవ్వడం లేదని మూడంతస్తుల జిల్లా కోర్టు భవనం పైనుండి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో రమ్య (27) అక్కడికక్కడే మరణించగా, ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని హైదరాబాద్ కు మెరుగైన వైద్యం కోసం తరలించారు. కాగా భర్త నవీన్ కు తీవ్ర గాయాలు కావడంతో మెదక్ లోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం పోలీసులు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రశ్నార్థకంగా డంపింగ్ యార్డు!?

## పెదవి విప్పని గుమ్మడిదల జేఏసీ

- నాయకులను నమ్ముకుంటే తప్పుకుంటారా ?
- సేకరించిన డబ్బుల లెక్కలు చెప్పండి
- ఆందోళన ఎందుకు విరమించినట్లు
- మా కష్టాలు మేమే పడతాం
- ఎన్నికల సమయంలో మా తడాఖా చూపిస్తాం
- జేఏసీ నేతల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం



**డంపింగ్ యార్డ్ రెండు గ్రామాల ప్రధాన సమస్య. గత 144 రోజులుగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నా సమస్య మాత్రం కొలిక్కి రావడం లేదు. ప్రతిరోజు నల్లవల్లి గ్రామ ప్రజలు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నా వారి శ్రమ వృధాగానే పోతుంది. ఈ విషయంలో వారికి మద్దతుగా నిలిచిన వివిధ గ్రామాల ప్రజలు తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. వారి ముందు నటన ప్రదర్శిస్తూ సహకరిస్తున్నామని కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఇలాంటి నాయకులను గ్రామ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. రోజుల తరబడి ఆందోళన చేస్తున్నా సమస్యను పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు గానీ పార్టీల నాయకులు గానీ అధికారులు గానీ తమకు పట్టింపు లేకుండా ఎందుకు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు నుండి ఉత్పన్నమవుతున్న ప్రశ్న.**

(గుమ్మడిదల-సిరిన్యూస్)

గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి, ప్యారా నగర్ గ్రామాల సరిహద్దులో రాంకీ సంస్థ ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా 144 రోజులుగా ఆందోళన చేస్తున్నా కొలిక్కి రాకుండా పోతుంది. అసలు డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరుగుతుందా ? ఈ ప్రాంతం నుండి పూర్తిగా ఎత్తివేస్తారా ? అన్న సమస్య ప్రశ్నార్థకంగానే మారింది. నిత్యం గ్రామంలో డంపింగ్ యార్డ్ పైన ఏదో ఒక రూపకంగా ప్రశ్నల వర్షం కురిపించడం సమస్యకు పరిష్కార మార్గాలు ఆలోచించడం తప్ప పూర్తిస్థాయిలో పరిష్కారం మాత్రం దొరకడం లేదు.

### నేతలకు తాయిలాలు ముట్టాయా ?

నల్లవల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ విషయంలో వివిధ పార్టీల నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి ఇతర ప్రాంతాలకు తరలించడంతో ఈ విషయాన్ని ఆసరాగా తీసుకొని అఖిలపక్షాన్ని ఏర్పాటు చేశారు. అన్ని కుల సంఘాల ద్వారా డబ్బులను వసూలు చేసి మహిళలను సైతం ఉద్యమంలో రోడ్డుపైకి దించారు. ప్రస్తుతం ఆందోళనకు ప్రాతినిధ్యం వహించిన ముఖ్య నేతలు మౌనం పాటిస్తున్నారు. ఈ విషయంలో గత 90 రోజులుగా గుమ్మడిదలలో రిలే నిరాహార దీక్షను చేపట్టి అన్ని కుల సంఘాలను వారి స్వార్థానికి వాడుకొని వదిలేశారని కుల సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు. ఇంట్లో ఉండే మహిళలకు డంపు యార్డ్ సమస్యను జటిలంగా చూపించి భయాందోళనకు గురిచేసి వారిని రోడ్డుపైకి తీసుకువచ్చి ఆందోళన కార్యక్రమాలు చేయించి పక్కకు తప్పుకున్నారు. చివరికి ఆందోళనలో ముఖ్య పాత్ర పోషించిన నాయకులకు అమ్యామ్యాలు ముట్టడం వల్లనే ఒక్కసారిగా కోర్టు కేసు ఉందని చెప్పి ఆందోళనకారులను నమ్మించి ఉద్యమాన్ని నీరు గార్చారని మహిళలు ఆరోపించారు. ఆందోళనలో ప్రధాన పాత్ర పోషించిన వారికి ఎంతో కొంత ముట్ట చెప్పారని ప్రచారం కొనసాగుతుంది. అందుకే ఆందోళనను విరమింపజేశారని తీవ్రస్థాయిలో ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఉద్యమంలో ప్రధాన పాత్ర మహిళలదే

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మహిళలు తమ చేతిలోకి తీసుకొని రాష్ట్రస్థాయికి తెలిసే విధంగా కొనసాగించారు. నిత్యం తమ పనులను పక్కకు పెట్టి డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరిగితే వచ్చే నష్టాలపై రోడ్డుపైన ఆందోళనకు దిగి పోరాటం కొనసాగించారు. అయినా మహిళలు పడిన కష్టం కొందరి స్వార్థం నాయకుల వల్ల వృధా పోయిందని చెప్పవచ్చు. ప్రస్తుతం మహిళలు నాయకులను నమ్మలేని పరిస్థితిలో ఉన్నామని వాపోతున్నారు. నిత్యం ఏదో ఒక వినూత్నమైన తీరులో ఆందోళన రాష్ట్ర స్థాయికి వినిపించే విధంగా తీసుకపోయామని, ఈ సమస్యను ఆసరాగా తీసుకొని కొందరు నాయకులు వారి స్వార్థానికి వాడుకొని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కుల సంఘాలు ఇచ్చిన డబ్బులు ఏమైనట్లు?

డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఆందోళనకు మద్దతుగా వివిధ గ్రామాలకు సంఘాల నాయకులు వారికి తోచిన విధంగా గుమ్మడిదల జేఏసీకి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దాదాపుగా 4 లక్షల రూపాయల వరకు జేఏసీలో డబ్బులు జమ కావడం జరిగింది. ఆ డబ్బులను ఎంత ఖర్చు చేశారు ? ఎంత ఉన్నది అన్న విషయాన్ని ఎవరికీ చెప్పకుండానే వదిలేశారు. సమస్య ఉన్న సమయంలో అన్ని సంఘాలు సహకరించినప్పటికీ ప్రస్తుతం డబ్బులు ఉన్నాయా లేవా అన్న విషయం మాత్రం ఎవరికీ వివరించడం లేదు. ఆ డబ్బులు ఎవరి సొత్తు కాదని ఆందోళనకు మద్దతుగా అందించిన డబ్బులని, వాటికి లెక్క చూపి వివరాలు తెలియజేయాలని గుమ్మడిదల జేఏసీ నాయకులను వివిధ కుల సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.







# మున్సిపాలిటీలో సమస్యల తిష్ట..

- గుమ్మడిదలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే
- సమస్యలపై దృష్టి పెట్టని కమిషనర్లు
- వార్డుల్లో పర్యటించని అధికారులు
- ఇంటి పన్ను వసుళ్లపైనే ఫోకస్స
- వర్షాకాల సీజన్.. ఆందోళనలో ప్రజలు

**(సిరి న్యూస్ గుమ్మడిదల):** గుమ్మడిదల పురపాలక సంఘం ఏర్పాటు జరిగిన సమయం నుండి గ్రామాలలో అభివృద్ధి ప్రస్తుతం కుంటుపడిపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పాలన ఉన్న సమయంలో తమకున్న సమస్యలను తమ వార్డు మెంబర్ తో పాటు సర్పంచ్ కి విన్నపించుకుంటే ఉన్న సమస్య తీరేదని ప్రస్తుతం తమ సమస్యలను చెప్పుకోలేని పరిస్థితి ఎదురవుతుందని పురపాలక సంఘం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ చిన్న సమస్యను సైతం అన్నారం, దొమడుగు, బొంతపల్లి, వీరన్న గూడెం నుండి గుమ్మడిదలకు వచ్చి చెప్పుకునే పరిస్థితి వచ్చింది అన్నారు. ఈ ప్రాంతంలో ఉండే వార్డు ఆఫీసర్ సైతం సమస్యలపై దృష్టి పెట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్లో ఎక్కడపడితే అక్కడ చెట్లు పెరగడంతో పాటు దోమల సంచారం పెరిగిందని వాటిపైన అధికారులు దృష్టి పెట్టలేకపోతున్నారని ప్రజలు తెలిపారు. ఏదో ఒక పనులు చెప్పుకుంటూ వార్డు అధికారులు కార్యాలయకు వచ్చి రానట్లుగా వస్తున్నారని తెలిపారు. కొద్దిపాటి వర్షానికి సిసి రోడ్ల పైన సైతం నీరు నిలవడం దోమలు వ్యాపించడం ఇబ్బందికరంగా ఉన్న విషయాన్ని మున్సిపల్ శాఖ అధికారుల ముందుకు తీసుక పోయినా పట్టింపు లేకుండా వివరిస్తున్నారు. ప్రజా పాలన వ్యవస్థ లేనందున తమను ఎవరు అడుగుతారనే ధీమాతో అధికారుల ఆలోచన తీరు ఉన్నదని ప్రజలు వాపోతున్నారు.

## కంపు కొడుతున్న మున్సిపాలిటి వార్డులు

గుమ్మడిదల పురపాలక సంఘంలో మున్సిపాలిటీ వార్డులు కంపు కొడుతున్నాయి. పారిశ్రామిక వాడ ప్రాంతంలో ఎక్కడి చెత్త అక్కడి దర్శనమిస్తున్నాయి. కేవలం ప్రధాన రహదారి గుండా మాత్రమే చెత్తను తొలగించడం గ్రామంలోని వీధుల గుండా చెత్త కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న తీసేవారి కరువయ్యారు. ఈ విషయంలో మున్సిపల్ శాఖ అధికారులకు గాని వార్డు అధికారులకు గాని కనిపించడం లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## వరాకాల సీజన్... ఫాగింగ్ లేదు

వర్షాకాల సీజన్లో దోమల బాధలు నివారించేందుకు ఫాగింగ్ చేయాలి కానీ గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎక్కడ కూడా ఫాగింగ్ చేసిన దాఖలాలు మాత్రం కనిపించడం లేవు. వేలాది రూపాయలు వెచ్చించి ఫాగింగ్ మిషిన్లను గతంలో కొనుగోలు చేసిన ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. మున్సిపల్ శాఖ అధికారు లు స్పందించి దోమలను నివారించే ఎక్కడ పడితే అక్కడ పేర్కొన్న చెత్తను తొలగించాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## కొత్త మున్సిపల్ అధికారి సమస్యలపై దృష్టి పెట్టేనా?

గుమ్మడిదల నూతన మున్సిపల్ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన విషయం అందరికీ తెలిసినదే. గతంలో ఉన్న మున్సిపల్ అధికారి సమస్యలపై దృష్టి పెట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయి. నూతన మున్సిపల్ అధికారి సమస్యలపై దృష్టిసారించి వార్డు గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.






# పట్టణ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలి

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తత ఉండాలి
- మున్సిపాలిటీలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి
- ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వేస్తే రూ. 5వేలు జరిమానా
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్, జూన్ 28 (సిరి న్యూస్) :** వర్షాకాలం పరిసర ప్రాంతాల నీళ్లు నిలువ ఉండడంతో చెత్త చెదారం దోమలు ఈగలు ఎక్కువగా ఉండటంతో విష జ్వరాలు వస్తాయి పరిసరాలను పరిశుభ్రంగా ఎంచుకోవాలని ఉద్దేశంతో శనివారం ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ మున్సిపాలిటీలో వివిధ వార్డుల లో సంబంధిత మున్సిపల్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు.. వార్డులలో సమస్యలు, ప్రజారోగ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత మునిసిపాలిటీ ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని వార్డులలో పర్యటిస్తూ శానిటేషన్ సిబ్బందికి, మున్సిపల్ అధికారులకు, పట్టణ ప్రజలకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లో మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటింటికి చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి అందించాలని, వివిధ షాపు ల యజమానులు ,మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న స్థలాలలో ఫుట్ పాత్ లపై చెత్త వేయరాదని తప్పనిసరిగా మున్సిపల్ సిబ్బందికే అందించాలన్నారు.వైన్ షాప్ నిర్వాహకులు ప్లాస్టిక్ విచలవిడిగా షాపుల ముందు పారవేసిన వారికి 5000 రూపాయలు జరిమానా విధించాలని కమిషనర్ కు ఆదేశం ఇచ్చారు ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా నర్సాపూర్ తీర్చిదిద్దే విధంగా ప్రజలు అధికారులు భాగస్వాములై ప్లాస్టిక్ నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ అనేది వైన్ షాపులు నుండే ప్రారంభం కావాలన్నారు వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కారంకు చేపట్టవలసిన కార్యచరణ పై ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తద్వారా నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు పోతుంది అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



**పెద్దశంకరంపేట జూన్ 28 (సిరి న్యూస్) :** పెద్దశంకరంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంకరంపేటలో ఈరోజు అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన పలువురు విద్యార్థులను ఆకట్టుకుంది. మానవ అవయవాలైన కన్ను, గుండె, అస్తిపంజరం, ఊపిరితిత్తులు, మెదడు మొదలగు వాటి పనితీరును వాటికి సంబంధించిన పరికరాల సహాయంతో చక్కగా వరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో హెడ్మాస్టర్ విఠల్ ప్రారంభించారు. భౌగోళికంగా సూర్యుడు, చంద్రుడు, భూమి, వాతావరణం కారణంగా జరిగే మార్పులను ప్రయోగాత్మకంగా వివరించారు. భౌతిక శాస్త్రంలో కుంభాకార, పుటాకార దర్పణాలు, కాంతి పరావర్తనం కు సంబంధించిన నమూనాలు, పెరిస్కోప్ ఉపయోగాలు, మొదలైనవి పరికరాల సహాయంతో విద్యార్థులు ప్రయోగాత్మకంగా వివరించారు. మండల కేంద్రం లోని వివిధ ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనకు వచ్చి ప్రయోగాలను గమనించారు. అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్, వెంకటేశం, దిగంబర్ ఉపాధ్యాయులు రవి, లక్ష్మణ్, ఆషా రాణి, ప్రవీణ్, హనుమండ్లు, శ్రీనివాస్, వెంకటేశం, అబ్దుల్ సమీ, రేణుక, అశ్విని, ప్రసన్న, భారతి, సంపూర్ణ, దయానంద్, ఉదయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు..

# వల్లూరులో వివాదం

- సొసైటీ గుర్తింపును రద్దు చేయాలని గ్రామస్తుల డిమాండ్
- చేపలను ప్యాక్ చేయడానికి పిలిచామంటున్న ముదిరాజ్‌లు




**నార్సింగి, జూన్ 28 (సిరి న్యూస్) :** మండలంలోని వల్లూరు లో చేపల విషయంలో శనివారం ఉదయం మళ్ళీ వివాదం నెలకొంది. దాదాపు సంవత్సర కాలం నుంచి గ్రామ ముదిరాజు లు ఇతర కులస్థుల మధ్య గ్రామ చెరువులలో చేపలు పట్టే విషయం లో గొడవ జరుగుతూ అనేక వివాదాలకు కారణమైంది. సొసైటి గా ఏర్పడిన ముదిరాజు లు కోర్టు ఉత్తర్వులు పొంది మృగశిర కార్తె నుంచి చేపలు పట్టడం మొదలు పెట్టారు. శనివారం చేపలు పట్టడానికి ముదిరాజు లు ఇతర ప్రాంతానికి చెందిన దాదాపు ఇరవై మంది తో పాటు మినీ లారీ తీసుకుని చెరువు వద్దకు చేపలు పట్టడానికి వెళ్లారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు వద్దకు వెళ్లి వారిని అడ్డుకుని, స్థానిక పోలీసులకు సమాచారం అందించి మినీ లారీ, చేపలు పట్టడానికి వచ్చిన వ్యక్తులను స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వల్లూరు గ్రామస్తులు తమ వాదనను వినిపిస్తూ గతం లో చెరువుల లోని చేపలు మొత్తం గ్రామ ప్రజలు అమ్ముకుని, దాని లో కొంత భాగం గ్రామాభివృద్ధి కోసం ఉపయోగించి మిగతా ముదిరాజు లు తీసుకునే వారని తెలిపారు. కానీ సంవత్సరం క్రితం ముదిరాజు లు సొసైటి గా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేయించు కొని చెరువుల పై సర్వ హక్కులు తమ వేనని అంటూ వివాదం మొదలు పెట్టారని అన్నారు. దానికి గ్రామ ప్రజలు అభ్యంతరం చెప్పగా వారు కోర్టు నుంచి చేపలు పట్టడానికి ఉత్తర్వులు పొందారని తెలిపారు. తాము స్టే ఆర్డర్ తీసుకుని వద్దాం అని అనుకున్నా కొన్ని కారణాల వల్ల కుదరక పోవడంతో, పోలీసులు, మత్స్య శాఖ అధికారుల ఆదేశించినట్లుగా ఊరకుండి పోయామని అన్నారు. అప్పట్లో చెరువులలో చేపలు పట్టే హక్కు 21 మంది సొసైటి సభ్యులకు మాత్రమే ఉంటుందని, ఇతరులు పట్టినట్లు నిరూపణ జరిగితే సొసైటీ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం తమతో చెప్పారని, నేడు ఇతర ప్రాంతం నుంచి చేపలు పట్టడానికి వచ్చి న వారికి పట్టుకుని పోలీసులకు అప్పగించామని అన్నారు. గతంలో చెప్పిన మాట ప్రకారం సొసైటీ గుర్తింపును రద్దు చేసి, గ్రామ చెరువులు తిరిగి మొత్తం గ్రామస్తులకు చెందేటట్లు చేయాలని డిమాండ్ చేశారు. తాము ఇతర ప్రాంతాల వారిని పాండీ కోసం, ఊరిలో అమ్మగా మిగిలిన చేపలను పాడవ కుండా పాక్ చేసి తరలించడానికి మాత్రమే పిలిచామని తమ వాదనను ముదిరాజు లు వినిపించారు. విషయాన్ని స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ రామాయంపేట సీఐ వెంకటరాజు గౌడ్, మత్స్య శాఖ అధికారులకు తెలపడం తో మత్స్య శాఖ వారు ఇరు పక్షాల నుంచి ఫిర్యాదులను లిఖిత పూర్వకంగా స్వీకరించారు. ఇరు పక్షాల ఫిర్యాదులను పై అధికారులకు తెలిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మత్స్య శాఖ అధికారులు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఇరు పక్షాల వారు సమ్యవనం పాటించాలని సీఐ వెంకటరాజు గౌడ్ కోరారు.

# మెరుగైన వైద్యం కోసం ఆర్థికసహాయం

- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేష్ గుప్తా

**శివంపేట్, జూన్ 28 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో మ్యాదరి యాదగిరి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయమును స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్థానికుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 5000 రూపాయలు మెరుగైన వైద్యం కోసం స్థానికుల ద్వారా అందజేయించారు. ఈ కార్యక్రమంలో మ్యాదరి అరుణ దొంతి గ్రామ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గాలివానకు కూలిన విద్యుత్ స్తంభాలు

- పరిశీలించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

**మెదక్ టౌన్, జూన్ 28 (సిరి న్యూస్) :** హవెలి ఘనపూర్ మండలంలోని స్కూల్ తండాలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి 33 కెవి విద్యుత్ లైన్ 9 స్తంభాలు కూలిపోయాయి. ఈసంఘటన స్థలాన్ని శనివారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మండల నాయకులతో కలసి పరిశీలించారు. విద్యుత్ ఎస్సీ శంకర్ తో ఫోన్ లో మాట్లాడి స్కూల్ తండా మీదుగా ఉన్న 33 కెవి విద్యుత్ లైన్ ను వేరే చోటుకు మార్చాలని సూచించారు. విద్యుత్ ఎస్సీ ఆఫీసులోనే ఉండటంతో తాండ వాసులతో కలిసి మెదక్ విద్యుత్ ఎస్సీ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి వెళ్లి విద్యుత్ ఎస్సీ శంకర్ కి మెమొరండము ఇచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన పెద్ద ఎత్తున వీచిన గాలి, వర్షానికి హవెలిఘనపూర్ మండలంలోని స్కూల్ తండాలో 33 కెవి లైన్ 9 స్తంభాలు కూలిపోయాయి అని అన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి విద్యుత్ స్తంభాలు కూలిపోయిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. స్కూల్ తండాలో ఇండ్ల పొలాల మీదుగా ఉన్న పాత లైన్ ను వేరే చోటుకు మార్చాలని సూచించారు. మూడు రోజులుగా తాండ ప్రజలు కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగా వేసే లైన్ ను ఇండ్ల మీదుగా పొలాలలో కాకుండా రోడ్డు వెంట వేయాలని ఎస్సీని కోరారు. వెంటనే స్పందించిన విద్యుత్ ఎస్సీ శంకర్ సాయంత్రం వరకు 11 కెవి లైన్ ద్వారా స్కూల్ తండా కు విద్యుత్ సరఫరా అందిస్తామని అన్నారు. వారం రోజుల్లో రోడ్డు వెంట కొత్త లైన్ వేసి నిరంతరం విద్యుత్ పునరుద్ధరణ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాండ ప్రజలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి విద్యుత్ ఎస్సీ శంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి,హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ తాండ తాజా మాజీ సర్పంచ్ యశోదా రంజా,మాజీ వార్డ్ మెంబర్ లు రవి నాయక్, బాధ్య నాయక్, నాయకులు మ్యాకల. సాయిలు, యామి రెడ్డి దాస్, గణేష్, తదితరులు ఉన్నారు.



# శివంపేటలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

- టీపీసీసీ కార్యదర్శి రాజిరెడ్డి



**శివంపేట్, జూన్ 28 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని శివంపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో శివంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి విచ్చేశారు. అనంతరం శివంపేటలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కమలాపూల్ సింగ్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, వారాల గణేష్, బి అంజయ్య, బి సత్తయ్య, దుర్గ్య నాయక్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎలా చూసుకుంటున్నరు

- విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన
- న్యాయమూర్తి ఎం. హేమలత
- వృద్ధులను పలకరిస్తూ వారి సమస్యలు
- మీ ఆలనా పాలన బాగా చూసుకుంటున్నారా
- ఏదైనా సమస్య ఉంటే మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ను ఆశ్రయించవచ్చు





**నర్సాపూర్, జూన్ 28 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ,మరియు మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నర్సాపూర్ స్థానికంగా ఉన్న విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్ ను న్యాయమూర్తి హేమలత,ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.విజన్ ఓల్డ్ ఏజ్ హోం లో ఉన్న వృద్ధులతో ప్రత్యక్షంగా కలిసి వారితో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసు న్నారు. మీ ఆలనా పాలన బాగా చూసుకుంటున్నారా ఏదైనా సమస్య ఉంటే మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ను ఆశ్రయించవచ్చు అన్నారు పలువురు వృద్ధులకు పింఛన్ రావట్లేదని పింఛన్ మంజూరు చేయించమని న్యాయమూర్తిని కోరడం జరిగింది. ఆమె స్పందిస్తూ అర్హులైన వ్యక్తులకు సంబంధిత అధికారుల ద్వారా మాట్లాడి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు, అదేవిధంగా వృద్ధుల పట్ల ప్రేమ అనురాగాలతో మమకారంతో వారిని చూసుకోవాలన్నారు. అన్నారు.. ఈకార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రతినిధి సుధాకర్ రెడ్డి, సిబ్బంది సుజాత, శిరీష, రాజు లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

- బీజేపీ మండల అధ్యక్షులు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి





**చేగుంట, జూన్ 28 (సిరి న్యూస్) :** ప్రజాపరిపాలనలో పాలకులకు, ప్రజలకు, మధ్యల వారీగా ఉండే, ప్రసార ఛానల్ ను, ప్రజలను చైతన్య పరిచే జర్నలిజంపై (ఓ న్యూస్ టీవీ ఛానల్) ప్రధాన కార్యాలయం పై దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని, చేగుంట బిజెపి మండల అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి మీడియా సమావేశంలో అన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, ఫోన్ టాపింగ్ ,విషయంపై ప్రచారం చేసిందనే కారణంతో ఓ న్యూస్ టీవీ ఛానల్ ప్రధాన కార్యాలయం పై దాడి చేయడం ఎంతవరకు న్యాయమని, టీవీ చానల్స్ వారు తప్పుడు ప్రచారం చేయలేదు కదా, చేస్తే వారిపై వీరు లీగల్ గా వెళ్లాలి కానీ ఇలాంటి చర్యలు చేపట్టడం ప్రత్తిక స్వేచ్ఛను, భగ్నం కలిగించడమే అవుతుందని అన్నారు, కొన్ని పత్రికలు చానల్స్ వారు నిజాలను నిర్భయంగా ప్రచారం చేస్తున్నారని, పార్టీలు ప్రజలలో నమ్మకం కోల్పోయి,పార్టీ మనుగడ కష్టమవుతుందని అక్కస్సుతో దాడి చేస్తున్నారనిఅన్నారు, వార్త ప్రసారాలపై దాడి చెయ్యడాన్ని చేగుంట భారతీయ జనతా పార్టీ తరపున ఖండిస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సోలార్ విద్యుత్ ఉత్పత్తికి స్థలసేకరణ

- మహిళా సంఘాలచే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం



**నర్సాపూర్, జూన్ 28 (సిరి న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి మహిళా సంఘాలచే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సాపూర్ లోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాదాయ భూములలో ఈ సోలార్ ప్లాంట్ నెలకొల్పుటకై స్థల పరిశీలన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ హైదరాబాద్ చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణారావు బృందం పరిశీలించి ఈ సందర్భంగా స్థల పరిశీలనతో పాటు దగ్గరలో ఉన్న సబ్ స్టేషన్ కి విద్యుత్ సరాపర మరియు స్థలం పరిశీలన చేయడం జరిగింది. నర్సాపూర్ మండలంలోని నాలుగు గ్రామ సంఘాల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు మొదటిగా రెండు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణారావు తో పాటు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, నాబార్డ్ నుండి ఏజీఎం రామారావు, నాబార్డ్ కన్సల్టెంట్ రామకృష్ణ, రెడ్ కో సంస్థ నుండి రవీందర్ చౌహన్ , జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్, విద్యుత్ శాఖ ఏడిఈ రమణారెడ్డి, దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస్, ఏపీఎం గౌరీ శంకర్, ఏపీఓ అంజిరెడ్డి, మండల సర్వేయర్ అభిలాష్ తో పాటు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట జిల్లా, జూన్ 28 (సిరి న్యూస్) :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమ ముందస్తు కార్యాచరణ, ఎన్ఆర్ఈజీఎస్ పనుల వేగవంతం, గ్రామపంచాయతీ లలో సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, గ్రామ పంచాయతీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు ఇచ్చిన లక్ష్యాన్ని తప్పని సరిగా పూర్తి చేయాలని, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా గుర్తించిన వివిధ ప్రాంతాల్లో ఫిట్టింగ్, ప్లాంటింగ్ చేయాలన్నారు. ప్లాంటింగ్ చేయగానే టీజీఎఫ్ఎంఎస్ సైట్ లో అప్లోడ్ చెయ్యాలి. సంరక్షణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు సకాలంలో పర్టిలైజర్,నీటిని అందిస్తే మొక్కలు ఏపుగా పెరిగే ఆస్కారం ఉందని, పెట్టిన ప్రతి మొక్క బ్రతకాలని, అధికారులు తరచూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. వేప, రావి, మర్రి, చింత, నేరేడు లాంటి మొక్కలు ఎక్కువ శాతం పెట్టాలని, ప్రతి మండలం లో విఐపి ప్లాంటేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాలలో ఆయా మండల ప్రజా ప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం చెయ్యాలని తెలిపారు. ఈత, మునగ తోటకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని.. మామిడి, జామ, సీతాఫలం, నారింజ, కొబ్బరి తోటలు పెట్టాలని, తోటల పెంపక రైతులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించాలని కోరారు. మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకులు సకాలంలో తప్పని సరిగా శుభ్రం చేయాలని,ఎల్లప్పుడూ నీటి షాంపిల్స్ ని ల్యాబ్ కు పంపించాలని, నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త, డ్రైనేజీలు పొంగడం లాంటిది ఉన్నట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2025 గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసమావేశంలో జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీ దేవి, పంచాయతీ రాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలు పేద రెడ్డిలకు అందాలి

- రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- జిల్లా రెడ్డి జేఏసీ నేతలు




**సిద్దిపేట టౌన్, జూన్ 28 (సిరి న్యూస్) :** అర్హులైన పేద రెడ్డిలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రెడ్డి నేతలు ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జిల్లా రెడ్డి జేఏసీ నేతలు మాట్లాడుతూ, రూ. 5వేల కోట్ల తో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ పార్టీ రెడ్డిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. రెడ్డి నిరుపేదలను ప్రభుత్వం పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో రెడ్డి జె ఏ సి పోరాటానికి దిగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి,గౌరవ అధ్యక్షులు మారెడ్డి రాంలింగా రెడ్డి,వర్కింగ్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణువర్దన్ రెడ్డి,జిల్లా నాయకులు దూది దుర్గారెడ్డి, రామంచ రాంచంద్ర రెడ్డి, అయిలేని గాల్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

# అర్హులకు పక్కా ఇందిరమ్మ ఇండ్లు

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్
- డీసీసీ ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్



**సిద్దిపేట జిల్లా, జూన్ 28 (సిరి న్యూస్) :** అర్హులందరికీ కచ్చితంగా పక్కా ఇందిరమ్మ ఇల్లు అందుతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన పేద వాడికి పక్క ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం లో భాగంగా శనివారం చిన్న కోడూరు మండల పరిధిలోని కస్తూరిపల్లి, మల్లారం, మేడిపల్లి గ్రామాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మహామ్మద్ షాబోద్దీన్ తో కలిసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఎలాంటి పైరవిలకు తావులేకుండా, నిజమైన లబ్ధిదారులకు పక్కగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహిళా మండల అధ్యక్షురాలు సింగిరాల లక్ష్మి, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి,ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు బత్తిని గణేష్ ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

- కొలిమి మల్లేశం మాదిగ



**సిద్దిపేట రూరల్, జూన్ 28 (సిరి న్యూస్) :** జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం మాదిగ పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సిద్దిపేట నియోజకవర్గంలోని గాడిచేర్ల పల్లి లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూలై ఏడున ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలని,ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30ఏళ్ల పోరాటం విజయం సాధించిందని, ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేసుకొని, ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి, ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కు లు సుందు స్వామి, యాదగిరి, మాదిగసంఘ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక

- అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



**సిద్దిపేట జిల్లా, జూన్ 28 (సిరి న్యూస్) :** లక్కీ డ్రా ద్వారా బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థుల ఎంపిక జరిపినట్లు అదనపు కలెక్టర్ గరిమగర్వాల్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా షెడ్యూల్ కులాల విద్యార్థులకు ఎంపిక చేసిన ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించడం జరుగుతుందని. ఇందుకొరకు విద్యార్థులను డ్రా పద్ధతిలో ఎంపిక చేసి, ఎంపికైన విద్యార్థులకు సిద్దిపేట, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ లలోని ఎంపిక చేసిన స్కూల్ లలో వసతితో కూడిన ఉచిత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా కమిటీలో నిర్ణయించిన మేరకు కేటాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు. డిఎస్డిఓ కవిత, జిల్లా విద్యాశాఖ అధి కారి శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్డబ్ల్యూఓ హమీద్, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాద నివారణకు చర్యలు

- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



**సిద్దిపేట జిల్లా, జూన్ 28 (సిరి న్యూస్) :** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా హెచ్ కె ఆర్ వారి సహకారంతో రాజీవ్ రహదారి పొన్నాల దాబాల నుండి దుద్దెడ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను ట్రిమ్మింగ్ మిషన్, వర్కర్స్ తో క్లీన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డి పిచ్చి మొక్కలను, వచ్చిపోయే వాహనాలు కనబడకుండా ఉన్నవాటిని తీసివేయడం జరిగిందని, రోడ్డుకు ఇరువైపులా చెట్లపొదలు ఉన్నందున,రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంవల్ల ప్రమాదాలు నివారించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# జిల్లా సహకార శాఖ ఎన్నికలు



సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 28 (సిరి న్యూస్) :జిల్లా సహకార శాఖ ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి నిర్మల రాజకుమారి, కార్యదర్శిగా శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి టి.జె.జె.ఎ.సి చైర్మన్ జావీద్ అలీ, రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వారు నూతన నాయకత్వాన్ని అభినందించి, తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జావీద్ అలీ ఈ సందర్భంగా మాట్లాడారు. సహకార వ్యవస్థ దేశ ఆర్థిక నిర్మాణానికి మూలస్తంభంలా పనిచేస్తోంది. గ్రామీణ అభివృద్ధిలో దీనిది కీలక పాత్ర. సభ్యుల హక్కులను కాపాడుతూ, పారదర్శకతతో ముందుకు సాగాలి. సంఘం సభ్యుల భాగస్వామ్యం ఉంటేనే అసలైన అభివృద్ధి సాధ్యం అవుతుంది, అని ఆయన వివరించారు. ఆయన మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ ఉద్యోగుల, సభ్యుల అభ్యున్నతికే కృషి చేస్తానని, సంఘాన్ని నూతన దిశగా నడిపించే బాధ్యత నూతన నాయకులపై ఉందని గుర్తుచేశారు. రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ, నూతన నాయకత్వం బాధ్యతతో, నిబద్ధతతో పనిచేస్తే, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడం మంచి సంకేతం. ఇది సంఘం ఐక్యతను చాటుతుంది అని పేర్కొన్నారు. నూతన అధ్యక్షురాలు నిర్మల రాజకుమారి మాట్లాడుతూ, ఈ బాధ్యత నాకు అప్పగించిన ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే విధంగా పని చేస్తాను. సంఘ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కార్యదర్శిగా ఎన్నికైన శ్రీధర్ మాట్లాడుతూ, సభ్యుల శ్రేయస్సు కోసం పూర్తి సమర్పణతో పనిచేస్తాను. ఏకగ్రీవంగా గెలుపొందిన ఈ అవకాశాన్ని సేవా పథంగా మార్చుకుంటాను అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం మొత్తానికి కసిని శ్రీకాంత్ ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. సంఘ సభ్యులుగా శివలింగ ప్రసాద్, పుష్పలత జయలలిత ఎం నిర్మల నరసింహారెడ్డి విజయ్ అరుణ్ కుమార్ టి నిర్మల బి స్వప్న లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఎస్ కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్ హాష్మి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవ్ రెడ్డి సహకార శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

- నూతన నాయకత్వం ఏకగ్రీవం

# త్వరితగతిన పనులు పూర్తిచేయాలి


- స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్



పటాన్ చెరువు, జూన్ 28 (సిరి న్యూస్) :పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని చిన్న వాగు సమీపంలో గల స్మశాన వాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులను శనివారం ఉదయం పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూ. 49 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో ప్రహరీ గోడ, చితి మండపాలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటు లోకి తీసుకుని రావాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డి ఈ నరేందర్, ఏ ఈ శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్, శ్రీరాములు, అశోక్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలో విద్యుత్ స్తంభం

- పట్టించుకోని విద్యుత్ అధికారులు



సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :డ్రైనేజీ కాల్వ లో ప్రమాదకరంగా ఒరిగిన విధ్యుత్ స్తంభం ఎప్పుడు కులుతుందో అని ఆందోళన చెందుతున్న స్థానికులు. విధ్యుత్ సిబ్బంది కి చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదన.ఉన్నత అధికారులు స్పందించి సమస్య పరిష్కారంచూపాలని డిమాండ్.సంగారెడ్డి పట్టణం లోని రాజాంపేట నుండి మల్కాపూర్ వెళ్లే దారిలో హ్యాపీ హోమ్స్ అపార్ట్మెంట్ ఎదురుగ రహదారి కల్వర్టుకు అనుకోని ఉన్న డ్రైనేజీ లో విధ్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఒరిగిపోయింది.ఎప్పుడు కులుతుందో అని స్థానికులు రోడ్డు పై వెళ్లే వారు ఆందోళన చెందు తున్నారు. విధ్యుత్ సిబ్బంది కి స్థానికులు చెప్పిన పట్టించు కోవడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి విధ్యుత్ ప్రమాదం జరుగకుండా ప్రజలకు హాని కలుగ కుండా సమస్య పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఖేడ్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ జూన్ 28 (సిరి న్యూస్) : ఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శనివారం రేవంత్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో నిలువ నీడలేని నిరుపేద గోస తీర్చడానికే ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా ఇల్లు లేని కుటుంబం ఉండకూడదనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతోందని ఆయన అన్నారు. నిలువ నీడలేని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాస్త ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే వరకు నిద్రపోమన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి పథకం ఒక్కొక్కటిగా తమ ప్రభుత్వం ముందుకు తీసుకు వెళుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వలన ఆర్థిక అవరోధాలున్న ప్రతి ఇంట సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయ హస్తం పథకాన్ని తూచా తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్ధవంతంగా పని చేయాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే తో అన్నారు. పట్లోళ్ల విఠల్ రెడ్డి, పంచగామ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలపై పట్టింపేది

## తనిఖీ చేయని విద్యాధికారులు

- ఇష్టానుసారంగా వ్యవహరించిన పట్టించుకోని వైనం
- తనిఖీలు చేయకపోవడంతో అధికారులపై విమర్శలు
- అనుమతులు లేకున్నా కాకతీయ గ్రూప్ హైదరాబాద్ పేరుతో కొనసాగింపు




నారాయణఖేడ్ జూన్ 28 (సిరి న్యూస్): ఖేడ్ పట్టణంలోని కరసగుత్తి రోడ్డు 161బీ జాతీయ రహదారిపై కాకతీయ స్కూల్ ఉంది. స్కూల్ లో లైబ్రెరీ, ప్రయోగశాలలు, ఆట స్థలం లేదు. స్కూల్ కు చుట్టూ పక్కల హోటల్, కట్టెల మషీన్, మెకానిక్ దుకాణాలు ఉన్నాయి. ప్రతి మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలో జరిగే సంత జరుగుతుంది. కాకతీయ స్కూల్ పక్కనే పశువుల సంత కొనసాగుతుంది. ఇవన్నీ సమస్యలు ఉన్నప్పటికీ డబ్బు సంపాదన ధేయంగా ప్రజలను మోసాగించడానికి కాకతీయ గ్రూప్ హైదరాబాద్ అని బోర్డు పెట్టుకొవడం విశేషం. రాష్ట్రంలో రెండు, మూడు చోట్ల కాకతీయ స్కూల్ పేరుపై స్కూల్ కొనసాగుతున్న కాకతీయ గ్రూప్ హైదరాబాద్ బోర్డు పెట్టి స్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారు. గతంలో కాకతీయ టెక్నో స్కూల్ పేరుతో కొనసాగిన స్కూల్ కు అనుమతులు లేకపోవడంతో పెరు మార్చి కాకతీయ స్కూల్ బోర్డు అమర్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అభ్యసించే పాఠ్యపుస్తకాలు ప్రైవేట్ పాఠశాలలో కూడా ప్రభుత్వ పుస్తకాలు కొనసాగాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కాకతీయ స్కూల్ యాజమాన్యం తాము ముద్రించిన పుస్తకాలు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంది. అంతే కాకుండా స్కూల్ యాజమాన్యం తెలిపిన బుక్ స్టాల్ లో పుస్తకాలు కొనుగోలు చేయాలి, వారు చెప్పిన ధర నే చెల్లించాలి. కొద్దీ రోజుల క్రితం కాకతీయ స్కూల్ ముందు ఉన్న మెకానిక్ షాప్ లో సిలిండర్ పేలడంతో దుకాణం అగ్నికి ఆహుతి అయింది. మెకానిక్ షాప్ లో ఉన్న కార్లు పురిగా ధ్వంసమయ్యాయి. రోడ్డుపై వెల్లుతున్న వాహనదారులకు గాయాలైయ్యాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కాకతీయ స్కూల్ వద్దకు చేరుకున్నారు. ఈ సంఘటనతో యాజమాన్యం అప్పటికప్పుడు పిల్లలను వదిలేసారు. ఇదంతా జరిగిన ఇప్పటి వరకు జిల్లా అధికారి, మండల విద్యాధికారి తనిఖీ చేసిన పాపాన పోలేదు. దింతో అధికారులు తనిఖీ చేయకపోవడంతో విమర్శలు వెలువెల్లుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కాకతీయ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# మిత్ర అసోసియేషన్ సహకారంతో నూతన స్టేజి

- ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ జూన్ 28 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 1983-1984 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులు వారు చదివిన పాఠశాలకు ఏదైనా జ్ఞాపికల సహాయం చేసి పాఠశాల రుణం తీర్చుకోవలానే ఉద్దేశంలో భాగంగా మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోనీ నూతన షెడ్డు(స్టేజి) నీ నిర్మించి దాని ప్రారంభోత్సవానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.నీ ఆహ్వానించి వారి చేతుల మీదుగా ప్రారంభించి. తరువాత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇంత చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నందుకు ఎంతో సంతోషంగా ఉందని సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శేట్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్,ఆనంద్ స్వరూప్ శేట్కర్, దారం శంకర్ సెట్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, తాహెర్ అలీ, ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా కార్యాలయంపై దాడి దుర్మార్గం

- ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలి
- మీడియా స్వేచ్ఛను కాపాడుకుందాం

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 28 (సిరి న్యూస్) :** హైదరాబాదులోని ఓ మీడియా న్యూస్ టీవీ కార్యాలయం పై బీఆర్ఎస్ కార్యకర్తలు జరిపిన దాడిని టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె ఫైజల్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు అనిల్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్దిక్ అహ్మద్ తీవ్రంగా ఖండించారు. తమకు వ్యతిరేకంగా ప్రసారమైన వార్తలను ఖండించుకునే హక్కు ఎవరికైనా ఉందని అంతేతప్ప పాశవికదాడులకు దిగడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. మీడియా హక్కులకు భంగం కలిగించడంతోపాటు భౌతికతలకు దిగడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు ఫోన్ టాపింగ్ విషయం కావచ్చు ఇతర ఏ అంశమైనా కావచ్చు ప్రజాస్వామ్యంలో చర్చించుకునే హక్కు ఉన్నదని అలాంటప్పుడు దాడులకు దిగడం ఏ రకంగా సమర్ధనీయం కాదని అన్నారు మీడియా కార్యాలయానికి వెళ్లి బెదిరించడం రాళ్లతో రాళ్లతో దాడులకు దిగడాన్ని ఏ ఒక్కరూ కూడా హర్షించబోరని చెప్పారు. గతంలో కూడా మీడియాపై అనేకమంది దాడులకు దిగారని నాడు కూడా తమ సంఘం తీవ్రంగా ఖండించిందని తెలిపారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఘటన చర్యలు తీసుకోవాలని కోరారు మీడియాపై దాడి చేయాలంటేనే భయం పుట్టే విధంగా చర్యలు ఉండాలని విజ్ఞప్తి చేశారు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. మీడియా స్వేచ్ఛను కాపాడుకుంటామని



ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా నిలబడతామని ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామిక వాదులంతా కూడా ఈ దాడులను ఖండించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# దూరపు బంధువే నిందితుడు

- ఇతర తగాదాలు మనసులో పెట్టుకొని హత్య
- బ్లేడుతో గొంతుకోసి
- పెట్రోల్ పోసి తగలబెట్టి హత్య

**హత్నూర, జూన్ 28 (సిరి న్యూస్) :** హత్య కేసు మిస్టరీ చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో జరిగింది. కాలి, మెడ పైన తెగిన గాయంతో హత్యకు గురి కావడంతో ఈ కేసు పై ప్రత్యేక దృష్టి పెట్టీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితునికి, మృతదేహాన్ని గుర్తించారు. జిన్నారం సీఐ నయీముద్దీన్ శనివారం హత్నూర పోలీస్ స్టేషన్లో వివరాలు వెల్లడించారు. తేదీ 25.06.2025 రోజు 19.00 గంటల సమయంలో ఒక గుర్తుతెలియని యువకుడి మృతదేహం, లభ్యం వయసు అందాజా 25 నుండి 30 సంవత్సరాలు గల అట్టి మృతదేహం కాలి, మెడ పైన తెగిన గాయముతో, హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో గల ఇప్పలకుంట కట్ట సర్వేనెంబర్ 319 లో పాక్షికంగా కాలిన మృతదేహం లభ్యం




అయింది. ఇట్టి కేసు క్రైమ్ నెంబర్. 114/2025 యూ/ఎస్ 103, 238 బి ఎన్ ఎస్ నమోదు చేసి పరిశోధన ప్రారంభించనైనది. పోలీస్ బృందం వెంటనే సాంకేతిక సహకారము తో మృతి చెందిన వ్యక్తి ని గుర్తించి అతని పేరు ఎరుకల శ్రీను తండ్రి సాయిలు , వయస్సు: 25 కాసాల గ్రామము గా గుర్తించారు.నిందితుడు అతని దూరపు బందువైన హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ఎరుకల మల్లేశం తండ్రి భూమయ్య, 45 కులం ఎరుకల, వృత్తి : ప్రైవేటు పరిశ్రమలలో ఎలక్ట్రీషన్ గా పనిచేస్తాడు. ఉద్దేశ్యం పూర్వకముతో గతంలో వీరిద్దరూ దొంగతనం కేసులో నేరస్తులు ఇట్టి కేసు , ఇతర తగదాల మనసులో పెట్టుకొని బ్లేడుతో గొంతు కోసి, పాట్రోల్ పోసి హత్య చేశాడని నెరమును నిందితుడు ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితున్ని రిమాండ్ కు తరలించారు.కేసు చేదించడంలో కృషిచేసిన హత్నూర శ్రీధర్ రెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బందిని సి ఐ అభినందించారు.

# సెయింట్ ఆంథోనీస్‌లో ఇన్వెస్టిట్యూట్ సెర్మనీ




**సదాశివపేట, జూన్ 28 (సిరి న్యూస్) :** సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఇన్వెస్టిట్యూట్ శర్మని 2025-2026 విద్యా సంవత్సరంలో హెడ్ గర్ల్ , హెడ్ బాయ్ ని ఎంచుకోవడం జరిగింది. హెడ్ గర్ల్ ఏం. హర్ష హెడ్ బాయి పి.ఆర్యన్ శ్రేయస్ నీ ఎంపికయ్యారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సంజీవ్ రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే న్యాయకత్వ లక్షణాలను తెలుసుకొని నాయకుడిగా ఉన్నప్పుడు ఎలాంటి బాధ్యతలు చేపట్టాలి ఏ విధంగా బాధ్యతగా ఉండాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల చైర్మన్ ఈ అంతోనీ రెడ్డి మాట్లాడుతూ నాయకుడు అనేవారు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకొని వారి సమస్యలకు తగిన పరిష్కారాన్ని చేకూర్చాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. భాగంగా సదాశివపేట సి.ఐ వెంకటేష్ మరియు సి.ఐ డేనియల్ మరికొందరు పోలీస్ బృందం హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సబితా డానియల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కి స్కూలుకు ముగ్గురి అర్హత



**వట్ పల్లి జూన్ 28 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని ఖాదిరాబాద్ ప్రాథమిక పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ కు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించాలని పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఏ కవిత కుమారి తెలిపారు. ఎంపికైన వారిలో రిత్విక్, రక్షిత, సాయి ప్రియ ఉన్నారు. వీరిని హెడ్మాస్టర్ కవిత కుమారి తో పాటు ఉపాధ్యాయులు అలేఖ్య, శ్రీనివాస్, తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రాము, దశరథ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలో 32 వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ రైసింగ్ వందరోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన టి.జి.ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, తోపాజి అనంత కిషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, మాజీ కౌన్సిలర్ రామప్ప,తులసి రామ్, పుష్పమ్మ, నటరాజ్, రామచంద్ర రెడ్డి, కార్తీక్ రెడ్డి, శ్రీశైలం, జయపాల్ రెడ్డి స్థానిక కాలనీవాసులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్ బైక్‌ల పార్కింగ్ అడ్డానా !

**గుమ్మడిదల, జూన్ 28 (సిరి న్యూస్) :** ఇది గుమ్మడిదల బస్టాండ్ బైకుల పార్కింగ్ కు అడ్డానా అన్న ప్రశ్న ఈ ఫొటోలు చూస్తే అందరికీ వస్తున్న సమస్య. పురపాలక సంఘం అయినా గుమ్మడిదలలోని బస్టాండ్ ప్రయాణికులకు బదులుగా బైకులకు పార్కింగ్ అడ్డాగా మారింది. ప్రయాణికుల నిలువు నీడ కోసం ఏర్పాటుచేసిన బస్టాండ్ ప్రస్తుతం వాహనాల పార్కింగ్ కే పరిమితమైపోయింది. బాటసారులు నిత్యం ఎవరో ఒకరు ఇక్కడ నిద్రపోవడం పరిపాటిగా మారింది. ఈ విషయమై మున్సిపల్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని బైకులకు అడ్డగా మారిన బస్టాండ్ వద్ద వాహనాలను తొలగించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా వినియోగంలోనికి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.